కావలెను

26 2 58 న వెలువడ నున్న 'ప్రజా పత్రిక' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు అనుభవంగల ఇన్ఛార్జ్ ఎడిటర్లు, రిపోర్టర్లు కావలెను అన్ని ప్రదేశాలలోను విలేఖరులు, డిపాజిట్టు కట్టగల ఏజంట్లు కావలెను వివరాలకు 'ప్రజా పత్రిక', 88 మౌంటు రోడ్ మద్రాసు 6 కి వ్రాయండి

పెండరు నోటీసు

వంటకు ఉపయోగించుటకు వీలగు పట్టుగా, 40 సీట్లుగల కొత్త పెట్రోలు బస్సు (పూర్తిగా నిర్మించబడినది) ఇతర పరికరములతో సప్లయి చేయుటకు 1953 ఫిబ్రవరి 18 వ తేది బుధవారము మ॥ 2 గంటలవరకు, సీలు వేసిన కవర్లలో డూప్లికేటు టెండరు, విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ గారిచే అంగీకరింపబడును ఇతర వివరములకు, ప్రిన్సిపాలు గారికి వ్రాసి తెలిసికొనవచ్చును

ప్రతి టెండరు వెంట, టెండరు విలువలో 5% సొమ్ము, బయానాగా క్రింద చెల్లించిన రసీదును జతపర్చి పంపవలెను ఈ సొమ్ము బయానా సప్లయి చేసిన తర్వాత వాపసు యివ్వబడును ఈ బయానా సొమ్ము ప్రిన్సిపాలు గారి పేర-మద్రాసు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో గాని, ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచులో గాని లేక మద్రాసు ప్రభుత్వపు ఖజానాలలో జేనిలో గాని చెల్లించి పొందిన రసీదును టెండరు వెంట జతపర్చవలెను

1953-54 సంవత్సరానికు గుంటూరు జిల్లా, లాం (పోస్టు) సందలి పశువులపరిశోధన కేంద్రమునకు పశుగ్రాసము సప్లయిచేయుటకు టెండర్లు

గుంటూరుజిల్లా, లాం (పోస్టు) సందలి పశువుల పరిశోధన కేంద్రమునకు 1953 యేప్రిల్ 1 వ తేదీనుండి 1954 మార్చి 31-వ తేదీవరకు కావలసిన తివుడు పొధుమపొట్టు వేరుశెనగచెక్క, పత్తి విత్తులు, ఉలవలు, పప్పుపొట్టు వగైరా పశుగ్రాసము సప్లయి చేయుటకు 1953 ఫిబ్రవరి 20 వ తేది మధ్యాహ్నం 3 గంటలవరకు సీలువేసిన కవర్లలో టెండర్లను, సూపర్ వైజర్ లైవ్ స్టాకు రిసర్చి స్టేషన్ లాం (పి ఓ) గుంటూరువారు కోరుచున్నారు

2 టెండరు పరతులు, పరిమాణములు పట్టీలు, టెండరు ఫారములు గల సెటు రెంటికి రు 5 1-8 లు చెల్లించి, పదరు ఫారములు, సూపరింటెండెంటు లైవ్ స్టాకు రిసర్చి స్టేషన్, లాం (పోస్టు) గుంటూరు వారి వద్ద పొందవచ్చును టెండరు పంపువారు పైన వివరించిన వస్తువుల విక్రయించుటకు లైసెన్సు పొందిన వారుగా వుండవలెను S C సుందరాచారి,

సూపరింటెండెంటు,
లైవ్ స్టాకు రిసర్చి స్టేషన్,
లాం (పోస్టు) గుంటూరు

రు 5/ లకే



ఇది విశాదగును

కరెంటుగాని బేటరీగాని లేకుండా స్పష్టముగా మధురముగా పాడుతూ దీన్ని ప్రచారము చేయుటకు స్వల్ప ధరకు యిస్తున్నాం వెల నెం 555 రు 5/ స్పెషల్ రకము నెం 666 రు 7/8 ఎక్స్ట్రా స్పెషల్ నెం 777 రీలక్సు రు 9/8 పోస్టేజి రు 2/8 పూర్తి సొమ్ము ముందుగానే పంపు వారికి పార్సెలు పోస్టేజి ఉచితం వేడే వ్రాయండి
AMERICAN CORPORATION
Post Box 86, (A P M) Amritsar

పొలకొల్లు మునిసిపాలిటీ

ప్రకటన

1958-54 సంవత్సరమునకు ఈ మునిసిపాలిటీయొక్క (1) శనివారం సంత (2) రోజువారి మార్కెట్టు (3) పశువుల సంత (4) కాట్టు స్టాండులు (5) మోటారు స్టాండు (6) గొర్రెల కసేళా (7) పశువుల కసేళా వీటియందు (జీజా పశువులు చేసుకొను కూళ్ళు (8) పశువుల సంతలో పేడ, చెత్త (9) టవునులోని పేడ (10) గొర్రెల కసేళాలోని పేడ (11) పశువుల కసేళాలోని పేడ (12) టవునులోని పంది పెంటి (13) పశువుల డిపోలోని పేడ తీసుకొనిపోవు హక్కును 10—2—58 తేది మంగళవారము మధ్యాహ్నము 2 గంటలవరకు మునిసిపల్ ఆఫీసు భవనమునందు కమీషనరుగారిచే గాని వారి అనుమతి పొందిన వారిచేత గాని బహిరంగముగా వేలము వేయబడును

పాట పరతులు వగైరా యావత్తు తహసీలు మునిసిపల్ కమీషనరువారి వద్ద తెలిసికొనవచ్చును

(సం) జే మోహన్ రావు
27 1-1953. కమీషనర్
మునిసిపల్ ఆఫీసు, పొలకొల్లు

రాజధానిఅంటే 'కొలువు'తో పెట్టే 'బొమ్మరిల్లు' కాదు

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ

ఒక మహా తపస్వి ఆత్మబలిదానం చేసిన తరువాత ఆంధ్ర రాష్ట్రం యిస్తామని ప్రధానమంత్రి ప్రకటన చేశారు ఆంధ్రరాష్ట్రం ఏర్పడటం తథ్యమని తెలియగానే ఆంధ్ర రాజధాని ఎక్కడ అనే విషయముపై పలువురు పలు విధాభిప్రాయాలు వెల్లడిస్తున్నారు ఈ ప్రకటనలు చూస్తే ఆంధ్రులు కచిత తపస్సున్న భిమడిపాటి వారినూ క్షి జ్ఞాపకానికి వస్తున్నది జేని కొఱకై పొట్టి శ్రీరాములుగారు అమరణ ప్రాయోపవేశ దీక్ష పూనించి ప్రాణార్పణ చేశారో ఆ విషయం పూర్తిగా మరుగై స్వార్థ కాంక్షులు పైకి వస్తున్నాయి ఆంధ్ర రాష్ట్రమునకు మద్రాసు నే రాజధానిగా చేస్తూ మద్రాసును ప్రత్యేక కమీషనర్ రాష్ట్రంగా చేయవలయునని వేది శ్రీరాములు ఉద్దేశం

వారు ఆదే విషయం దీక్షారంభంలో ప్రకటిస్తూ మద్రాసు పుట్టు పూర్వోత్తరాలేమిటో ఎవరి కోరికలో వ్యాయమున్నదో, చరిత్రాధార మున్నదో, ఎవరివల్ల మద్రాసు ఏర్పడి పెంపొందిందో, విచారించకుండా చే పరతుగా మద్రాసు అరవలకే వదలాలె అని రాజముద్రిక చేపట్టిన ప్రధానమంత్రి అవడం వలబు కొదనిగూడా శ్రీరాములు గారు సూచించారు మద్రాసుపై ఆంధ్రుల హక్కును ఆయన ఎన్నో ఉదాహరణలతో నిరూపించారు మద్రాసు లేని ఆంధ్రరాష్ట్రం ఇస్తామని అధికార్లు అనడం కొనా ఆంధ్రులు అంగీకరించడంగాని శ్రీరాములు గారి ఆత్మార్పణను గురించినట్లే అవుతుంది ఆయన మహా త్యాగాన్ని న్యూన పరచినట్లే అవుతుంది

రాజధానిపట్టం బొమ్మరిల్లు కాదు తమవూళ్లో తమ యింట్లో తమ బొమ్మల కొలువులో పెట్టుకోడానికి రాజధానీ నగరము వివిధశాఖల కార్యాలయాలు పెటుకోవటానికి విశాలమైన అనేక భవనాలు ఆ కార్యాలయోద్యోగులు, బాకర్లు, తదితర సిబ్బంది నివసించడానికి అనేక గృహాలు కలదిగా ఉండాలె తృణకాష్ఠ జల సమృద్ధి కలిగి, ఆరోగ్య ప్రదమైన శీతోష్ణ పరిస్థితి కలదిగా ఉండాలె రైళ్లు, బస్సులు, ట్రాములు, విమానాలు రాకపోకలు సేయడానికి అనుగుణమైనదిగా ఉండాలె దరిదాపులో స్వదేశ విదేశ వ్యాపారము చేయుటకు అనువైన రేవుగల సముద్ర తీరముకలదై ఉండాలె ముఖ్యంగా యావదాంధ్ర దేశానికి మధ్యగా ఉండాలి

ఇవేవీ చూడకుండా మా వూరిలో మేడ లున్నవి, మా వూరిలో కోటలున్నవి, మాది తీరప్రదేశము, మా ఊరిలో రాజధాని పెట్టమంటే మా ఊరిలో రాజధాని పెట్టమని మెమోరాండాలు సమర్పించడం చూస్తే నలుగురు నవ్వేటట్టుగా ఉన్నది ఒక వాయకుని సూచనమీద నిలబడవలెనే విషయం ఆంధ్రులు అరవలను చూచి నేర్చుకోవలసిన ముఖ్యమైన ప్రథమ పాఠం ఈ పాఠం నేర్చుకోకపోతే మనకు ఇవే గుణపాఠం అవుతుంది

అరవలలో తెను వాయకుడే పదం మొదలు పెట్టుతాడో అందరు అదే అందుకుని లయబద్ధంగా పాడుతారు అప్రకృతి అనేది కనిపించదు

ఆంధ్రులలో ఈ ఐక్యత కలికానికైనా కనిపించదు

ఏ ఆశయ సాఫల్యంకొఱకు పొట్టి శ్రీరాములుగారు ఏబదిఎనిమిది దినాలు దీక్షోపవాసం చేసి తనువుచాలించారో, ఆ విషయం పాటించరు శ్రీరాములు గారు ఆ సువులు విడిచారనగానే పోటుల ఏచ్చాలు, రైళ్లుఆపారు, కొట్టు కట్టేశారు, ఆఫీసులు పాఠశాలలు బందు చేయించారు ఉపవాసాలు చేశారు, సభలుచేశారు, తీర్మానాలు చేశారు, ఊరేగింపులు చేశారు ఆయన ఆశీస్సులు గంగలో కలిపారు వాటితోపాటు ఆయన ఆశయాలు గూడా గంగలో కలిపారో ఏమోగాని, ఆయన ఆత్మబలిదానంవల్ల అత్యంత త్వరగా ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్రం విషయంలో తమ తమ స్వార్థపరత్వాన్ని మాత్రం ఉజ్జగించలేదు

మద్రాసుకు కడుదూరంగా ఉన్న శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలవారు సైతం ఆంధ్రరాజధాని మద్రాసులో ఉండటానికి అభిమానిస్తూ ఉండగా, విజయవాడ, బందరు, గుంటూరు, కాకినాడ, చీరాల, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, కడప మొదలైన వూళ్ళవారు మావూరు రాజధాని చేయమంటే మా వూరు రాజధాని చేయమని మెమోరాండాలు సమర్పిస్తూ జస్టిసు పాంథూసు చీకాకు పెట్టడం అత్యంత శోచనీయంగా ఉన్నది యావద్భారత జనానికి ప్రసిద్ధయాత్రాస్థలమైన అనవరతము వచ్చిపోయే యాత్రికులతో క్రిక్కిరియుండు తిరుపతి రాజధాని చేయమనడం ఏమి సబబో తెలియదు

ఊరిలో శాలువైదు పెద్ద భవనాలున్నంత మాత్రాన వెంకటగిరిగాని చంద్రగిరిగాని రాజధానికి ఎట్లు అనుకూలం కాగలవు గ్రుక్కతిడుపుకోడానికి నీళ్లు లేక ఉన్నదే కష్టం అవునా అనేది తిరుపతి రాజధాని చేయమనడం ఏమి సబబో తెలియదు

ఆంధ్రులు ఈ విధంగా అవుతూ ఉంటే, గుంటూరు రాజధాని నెట్లు భరించగలరు? కొండలతో, వనులతో, కొలువులతో రైళ్ల కూడలితో ఇప్పటికే నివాస సౌకర్యాలు లేక విజయవాడ ప్రజలు గుడ్డు కుడుచుకుంటున్నారు ఇక ఈ రాజధాని నెట్లు భరించగలరు బందరొకమాట, కాకినాడ రాయలసీమకు అందుబాటు కాదు

ఆంధ్రదేశపు నడిబొడ్డున ఒక వేళ రాజధానిని నెలకొల్పితే అది ఐంద్రజాలికంగా డబ్బు గిబ్బు లేకుండా ఒక్కమారుగా మాయాబజారుగా వెలియదు కోట్ల రూపాయలు కావాలె ఉక్కు సిమెంటు కలప మొదలైన గృహనిర్మాణ సామగ్రి అత్యధికంగా కావాలె పంచవర్ష ప్రణాళికను అమలు పఱచవలెనని ఆతురపడుతున్న భారతి ప్రభుత్వం ఈ భారం తలకెత్తుకోదు సవ్యాంధ్ర రాష్ట్రం ఆ బరువు మోయలేదు అరవలవద్ద ఆ పరిహారం పుచ్చుకోవాలె మఱి వాళ్ళవద్ద మాత్రం పూర్చున్నవా?

స్వార్థం అనేది అందరికీ ఉన్నది మాకూ ఆంధ్ర మహాభినిర్మాణం ఒక మా బాపట్ల రాజధాని అయితే బాగుండునని గంపంతో ఆశిస్తున్నది అందరు చూపిన దానికంటె అధిక సౌకర్యాలే మా బాపట్ల కున్నవి బాపట్ల మెయిన్ లైనుమీద ఉన్నది కలకత్తా మెయిలు గ్రాండుట్రంకు ఎక్స్ప్రెస్ మరూరి మీదుగా వెళ్లుతాయి

బాపట్ల మొదలుకొని చిన్నగంజాము వఱకు ఇంచుమించు 20 మైళ్ల ప్రదేశం రాజధానీ విస్తరణ కొంతో అనుకూలంగా ఉన్నది చక్కని సముద్రతీరం చల్లని గాలి తియ్యని నీరు మూకరు నీటి కొళాయిలు పెట్టకపోయినా నీటి ఇబ్బంది అనేది లేదు చిన్న చిన్న బావు బారెడు చేత్రాడుతో నీలు తోడుకోవచ్చు వానా కాలమైతే చేత్రాడు లేకుండానే గంగాళంలో ముంచుకున్నట్టుగా బావిలో ముంచుకోవచ్చును నీటికటకట అనే మాట ప్రాంతానికి లేనేలేదు

విశాలమైన పితి పైకతస్థలులపై ఎన్ని భవనాలైనా నిర్మించుకోవచ్చును చరిత్ర ప్రసిద్ధమైన వాడేవు మోటుపల్లి రేవులు ఈ ప్రదేశంలో ఉన్నాయి కొత్తపట్నం రేవు గూడా సన్నిహితంగా ఉన్నది రైళ్ళకూడలైన విజయవాడ వలభయిమైళ్ళ దూరంలో ఉన్నది ఓంగోలు మీరుగా కర్నూలు జిల్లాతో కలిపే మార్గాలున్నవి ఇన్ని వసతులున్న బాపట్లరాజధాని కొనలేనని మేము కోరడంలేదు తగిన ఆర్థిక స్తోమతు చూచుకోకుండా రాజధాని ముచ్చట కోరకు తమతమ వూళ్లల్లో రాజధాని పెట్టమనడం ఆలోచనలేనిది తమ కొకపార్టీ ఉన్నది కనుక తమప్రత్యేకతను నిరూపించుకోవేందుకు తామూ ఒకటి చూపించడంగాని, ఇతరులు సూచించిన దానిలో చేరకపోవడంగాని ఆంధ్రుల అనైక్యతను నిరూపించడానికి తార్కాణమే అవుతుంది

ఆంధ్రరాష్ట్రం ఏర్పడి వలసినది ఆరోజులో ఆంధ్రరాష్ట్రోద్యమాన్ని ఎంతో తీవ్రంగా సాగిస్తున్న ఆంధ్రులు నిరాకరణోద్యమం రాగానే స్వరాజ్యంవస్తే స్వరాష్ట్రం అప్పుడే వస్తుందని అసహాయోద్యమంలో చెరికి జైళ్లకు పోయిరి లాఠీదెబ్బలుతినిరి కాపనోల్లంఘనాలు చేపట్టినులు నిరాకరించిరి పైనును కమిషనునను తిరస్కరించిరి అనేకమంది ఆంధ్రప్రముఖులు గాంధీ ప్రధానమంత్రులు కాగా ప్రభుత్వ పక్షంవారే ఈసుతో వారితో సహకరింపమనిరి

ఈనాటి తెలివి ఆనాడుండి, జస్టిసు పక్షము వారితో ఏకాంతం సౌహార్దంతో మెలగినను ఆంధ్ర విశ్వవిద్యాలయంతో బాటు ఆంధ్రరాష్ట్రంగూడా వచ్చేది ఆనాడైతే రాయలసీమవారిలో ఇంతప్రాతికూల్యం చెలరేగేది కాదు అరవలింత త్రాడుబారేవారు కారు, సహోత్సుడు పోవడమూ పడేలుపోవడమూ, పండితి నెహ్రూ బహుభాషలు కలిసి ఉన్న రాష్ట్రవాసుల కష్టాల అనుభవం తెలియనివాడు కాడు మరవలు ప్రముఖ పదవులలో ఉండి ఆంధ్రులమాట కొగనీయకపోవడమూ, ఆంధ్రులు ఆయికమత్యంలేక సంక్షోభావం కోల్పోయి దుర్బలులుగా కావడమూ ఆంధ్రరాష్ట్రావిర్భావానికు ప్రతిబంధకాలై

శ్రీరాములుగారి వంటి ఉత్తమోత్తమ తపస్విని బలిపెట్టుకోవలసి వచ్చింది ఇంతటనైనా ఆంధ్రులు పక్షభేదాలెందకుండా శ్రీరాముల గారి కోరిక ప్రకారము ఆంధ్రరాష్ట్రమునకు మద్రాసే రాజధానిగా ఉండవలెనని, మద్రాసు పరిసరప్రాంతాలలో చీఫ్ కమిషనరు రాష్ట్రంకావాలెనని ఏకగ్రీవంగా కోరడం పనుచిత్రమైన కార్యంకాగలదు

జెకోస్లావాకియా నిర్ణయం

లండన్, జనవరి 30 విశ్వరాజ్యసమితి విద్యా, వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థనుంచి తాము ఉపసంహరించుకోవడానికి నిశ్చయించుకొన్నట్లు జెకోస్లావాకియా ప్రభుత్వం ఆ సంస్థ కార్యాలయానికి ఈ వేళ తెలియజేసింది



జనవరి 24 న శ్రీకాకుళంజిల్లా రెవిన్యూశాఖ ఆటల పోటీలలో అపూర్వ మయినది గాడిదల పందెం. ఇందులో ఎం. ఎల్. ఏ. లూ, ఉన్నతోద్యోగులూ పాల్గొన్నారు.

శ్రీకాకుళం రెవిన్యూ ఆటలపోటీలలో కాక్ రేస్ (గోతాలలో నిలబడి దూకుతూ వెళ్ళటం) దృశ్యం పబ్ జడ్జీ గోవిందరాజులుగారికి ఇందులో మొదటి బహుమానం వచ్చింది

క్రీడారంగం

నేషనల్ బాడ్మింటన్ పోటీలలో సెమి ఫైనల్సు ఘట్టం

యూనివర్సిటీల పోటీలలో కొత్త రికార్డులు

గుంటూరు గాంధీ మెమోరియల్ ఆటలపోటీలు

లక్నో జనవరి 30: ఇప్పుడిక్కడ జరుగుతున్న నేషనల్ బాడ్మింటన్ పోటీలలో ఢిల్లీ ప్రతినిధి ఎ ఎల్ దివాన్, బెంగాల్ ప్రతినిధి మనోజ్ గుహ సింగిల్స్ సెమిఫైనల్సులో ప్రవేశించారు సెమిఫైనల్సులో దివాన్ దేవిందర్ మోహన్‌తోనూ, గుహ టి ఎస్ పేథ్‌తోనూ పోటీ చేస్తారు ఎ ఎల్ దివాన్ సంఘానాయకుడు (బొంబాయి)నీ, గుహ మాగ్రీఫెరీరా (బొంబాయి)నీ ఓడించారు

స్త్రీల డబుల్సులో మిస్ సుశీలా రేగ్, మిస్ కిరిట్ (బొం)లు మిస్ వైనీపా మిస్ కె షేఠీ (ఉప) లను ఓడించి ఫైనల్సుకు వచ్చారు రెండవ సెమిఫైనల్సు మిసెస్ జేలిన్ మిసెస్ కానూలకూ, మిస్ సంగియా, మిస్ అగ్బీర్ కార్‌లకూ జరుగుతుంది

మిక్స్‌డ్ డబుల్స్ సెమిఫైనలుల్లో నందూనాయకుడు, ఎస్-భిట్‌లు మిసెస్ బాలు టి ఎస్ పేథ్‌లనూ, మిస్ రేగ్ ఫెరీలాలు మిసెస్ జేవిడ్, దివాన్‌లనూ ఓడించి ఫైనల్సులో ప్రవేశించారు

యూనివర్సిటీల ఆటలపోటీ

మద్రాసు, జనవరి 30 నిన్న ఇక్కడ ప్రారంభమయిన యూనివర్సిటీల వ్యాయామక్రీడల పోటీలలో ఈ వేళకూడా కొన్ని కొత్తరికార్డులు - యూనివర్సిటీల 50-మైలరోల్పబడినవి అవి ఈ విధంగా ఉన్నవి

(1) పురుషుల 1500 మీటర్ల పరుగు-4 ని 12 6 సె (పాతరికార్డు 4 ని 17 6 సె)-లక్ష్మణరావ్ జగతాప్ (పైనూరు)

(2) 400 మీటర్ల హర్డిల్స్—52 2 సె (52 7 సె)—జంబు శేషన్ (మద్రాసు కాప్టెన్)

(3) 100 మీటర్ల పరుగు (హోలీ కాండ్లు) 10 6 సె (10 7 సె)—హరదయాళ్ సింగ్ (పం)

(4) స్త్రీల షాట్ పుట్ 26 అ 6½ అం (24 అ 11½ అం) మిస్ వెరోనికా కాకస్ (పై)

(5) స్త్రీల 50 మీటర్ల పరుగు (సెమిఫైనల్సు) 6 8 సె (7 4 సె)-వెరోనికా కాకస్

స్త్రీల 50 మీటర్ల రెండవ సెమిఫైనల్సులో మేరీటీన్ కాప్టెరీనా (బొం) కూడా 7 8 సెకండ్లతో పాత రికార్డును మించింది పురుషుల 400 మీటర్ల హర్డిల్స్ పోటీ చాలా అద్భుతంగా ఉన్నది జంబుశేషన్, పంజాబ్ కాప్టన్, అవర్ జిత్ సింగులు చివరి వరకూ సమానంగా వచ్చారు కాని జంబుశేషన్ ఆఖరిదూకును టేపుమీదికి దూకి కింద పడిపోయినాడు ఎవర్లో మొదట టేపును ఆనుకుంటే వాళ్లు గెలుస్తారన్న మాత్రాన్ని పట్టి జంబుశేషన్ గెలిచినట్లు ప్రకటించబడ్డది టైమును పట్టిచూస్తే అమర్ జిత్ టైముకూడా 56 7 సెకండ్లే ఉంటుంది

కీటి సైనల్సు పోటీలు ఫలితాలు పురుషులకు 1500 మీటర్ల పరుగు (1) లక్ష్మణ్ రావ్ జగతాప్ (పై) 4 ని 12 6 సె (2) ఎ ఎస్ హన్సీ (కర్నా) (3) ముత్తప్ప (పై)

400 మీటర్ల హర్డిల్స్ (1) కి వి జంబుశేషన్ (మ) 56 7 సె (2)అమర్జిత్ సింగ్ (పం) (3) ఎం ముత్తప్ప (పై)

లాంగ్ జంప్ (1) బలవంత్ సింగ్ (పం) 20 అ 8 అం (2) వి ఎ మాల్వియా (అలహా) (3) జాకబ్

షాట్ పుట్ - (1) సుఖ్ దేవ్ రాజ్ (పం) 36 అ 7¾ అం (2) వి పి మాల్వియా (2) హరీందర్ సింగ్ (పం)

జవ్లిన్ త్రో - (1) శివదేవ్ సింగ్ 106 అ 8½ అం (2) జి ఆర్ ఇరాని (బొం) (3) భీమ్‌సింగ్ (పం)

స్త్రీల షాట్ పుట్ (1) వెరోనికా కాకస్ (పై) 26 అ 6½ అం (2) సి ఓకాసల్ (కర్నా) (3) మేరీసిలోస్ (బొం)

గాంధీ మెమోరియల్ చాంపియన్‌షిప్ పోటీలు

గుంటూరు జనవరి 29 గాంధీ మెమోరియల్ ఓపెన్ చాంపియన్‌షిప్ వాల్లబ పోటీలు గుంటూరులో జరుగుతున్నవి వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన కాలేజీలు, క్లబ్బులు, వ్యక్తులు పోటీలో పాల్గొంటున్నారు 26, 27 తేదీల ఫలితాలు ఈ విధంగా వున్నవి

26వ తేదీ

టెన్నిస్ - టి టి కృష్ణమూర్తి జి రామమూర్తిసీ ఎలమద్రక్లబ్ ప్రతినిధి గుంటూరు బార్ క్లబ్ నూ, విజయవాడ ఎస్ శ్రీరాములు ఎస్ ఎస్ ఆర్ వి ప్రసాదరావునూ, ఎం ఎస్ శాస్త్రి చారినీ, సీతారామయ్య సత్యంనూ ఓడించారు డి ఎస్ ఆర్ శాస్త్రికి వాకోవర్ లభించింది

క్రికెట్: 1 గుంటూరు హిందూ కాలేజి ఎగ్జిబిటర్స్ ఎసోసియేషన్‌ను 102 పరుగుల తేడాలో ఓడించింది (159 56)

హిందూ కాలేజి మంగపతి 36, కృష్ణమూర్తి 22 ఎగ్జిబిటర్స్ బౌలింగ్ రమణ 40 పరుగులకు 4 వికెట్లు, అస్గర్ అలీ 35కి 4

(2) గుంటూరు క్రికెట్ క్లబ్ ఏలూరు అశోక్ క్రికెట్ క్లబ్బును 5 వికెట్లలో ఓడించింది (66-55) గుం క్రికెట్ కాలేజి 27, శంకరరావు 25 గుంటూరు బౌలర్ కృష్ణమూర్తి 18 పరుగులకు 6 వికెట్లను తీసుకున్నాడు

(3) మద్రాసు యంగ్ మెన్స్ ఎసోసియేషన్ విజయవాడ క్రికెట్ క్లబ్బును ఓడించింది (138-52) మద్రాసు జట్టులో వాసుదేవస్థప్ప 31 కామరాజు తరావు 22 పరుగులు చేశారు బౌలర్లలో పి బంగారా 20కి 6 వికెట్లనూ, హరిలాల్ 24కి 3 వికెట్లనూ తీసుకున్నారు విజయవాడ బౌలర్లలో రాధాకృష్ణ 21కి 3 సుజరాజ్ 21కి 3 తీసుకున్నారు

27 వ తేదీ

టెన్నిస్ ఆర్ వి రమణశాస్త్రి వీరభద్రరావునూ, కె గోపాలరావు హర్షవర్ధనరావునూ, ఎస్ శ్రీరాములు, డి కిష్టప్పను, ఎలమర్రక్లబ్, కె ఎల్ ఎన్ స్సనూ డి ఎస్ ఆర్ శాస్త్రి హనుమంతరావునూ ఓడించారు హనుమంతరావు మూడవ సెట్టులో గాయపడి విరమించుకున్నాడు (3 6, 6-4, 5-5)

బాడ్మింటన్ ఫైన్స్ గుంటూరు లక్ష్మీఫైన్స్ గుంటూరు ఫైన్ ఫ్రెండ్స్‌ను ఓడించారు

క్రికెట్ గుంటూరు రిక్రియేషన్ క్లబ్ గుడివాడ క్రికెట్ ఎసోసియేషన్‌ను ఓడించింది (182-66) గుంటూరు క్లబ్బులో వై ఆర్ ప్రసాద్ 35 జి ప్రసాద్ 43 మన్‌బూల్ 41 పరుగులు చేశారు బౌలర్లలో ఆర్ ఎం విద్యాసాగర్ 3 కి 7, ప్రసాద్ 9 కి 3 వికెట్లను తీసుకున్నారు (స్వ వి)

ఆంధ్రరాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ఫిబ్రవరి నెల 1 వ తేదీన అఖిలాంధ్ర వలసు ఎసోసియేషన్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు గుంటూరులో శ్రీ ఎకొండయ్య పంతులు హాలులో (హిందూ కాలేజి) జరుగుతాయి ఉదయం 8-30 కు ప్రారంభోత్సవం వెయిట్ లిఫ్టింగ్, దండు, ఆసనాలు మొదలైన పోటీలు ప్రారంభమవుతాయి మధ్యాహ్నం 1 30 నుంచి కిరీం సాధన, బలప్రదర్శన, వెయిట్ లిఫ్టింగ్, ఆరోగ్య విజ్ఞాన సమ్మేళన ప్రదర్శనలు జరుగుతాయి

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 31

బంగారం-వండి పేటెంటుధ్యాన్నం 1 గంటకు పవరను 1-8 ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా రు 61-4-0
పెట్లాబంగారు తులం రు 89 0-0
నూన బంగారు రు 87 12 0
వీసువండి తులం100 కి రెడి 162 0-0
వండి తులం 1-8 రు 1-10-6

వేరుశనగ

(581 పౌ॥ 1 కి ఎక్సుబోస్టా గిడ్డంగులు మెషీను సేల్సుటాక్సుతో సహా) కొత్త పరకు రు 160-161
వేరుశెనగనూనె ఎక్సు పెల్లర్ బిలో8% (500పౌ) రెడి చిల్లరధర రు 328 0-0
టెంకాయనూనె (37½ పౌనులు గల అంబుమార్కు రు 31 0-9
ఎం ఎస్ బ్రాండ్ డబ్బా) 81-0-9
ఎవరెస్టు ,, రు 80-12-9

పసుపు దారం

	ఫ్రీమార్కెట్
ఉయ్యూరు ఎలాపురం హోస్పేట	రు 94-0-9 95 0 9

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వంకటేశం)

హైద్రాబాద్, జనవరి 31:

బంగారం తు 1-8	108-0-0
వండి 100 తు	187-0-0
పసుపుపల్లా	40-66-0-0
పెసలు	60-0-0 65-0-0
కందులు	41-0-0, 48-0-0
మినుములు	60-0-0, 65-0-0
లంకెలు	51-0-0-52
ఉలవలు	28-8-0-39
కందిపప్పు పెదది	60 0-0 62
కందిపప్పు చిన్నది	55 0 0-56
పెసరపప్పు	82 84 0-0
మినప పప్పు	87 90
వేరుశనగపప్పు	92 0-0
ఆముదాలు	63 8-0
చింతపండు	85-0 0-95
మిర్చి	55 0-0-105 0-0
పసుసులు	44 48
నరియాలు	7-12-0-8 0-0
ఆవాలు	11-0-0-12 0-0
ఉల్లిగడ్డలు	18-0-0-16-0-0
నువ్వులు	78 0-0-92

తిరువళ్లూరు, పొన్నేరి తాలూకాలను ఆంధ్రరాష్ట్రంలోనే చేర్చాలి

ప్రాంతీయ చేనేత సంఘంవారి అభ్యర్థన

మాదరపాకం, జనవరి29

చెంగల్పట్టు జిల్లాలోని పొన్నేరి తిరువళ్ళూరు తాలూకాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఆ తాలూకాలలోని ఆంధ్ర చేనేత కార్మిక ఆర్గనైజింగ్ కమిటీవారొక ప్రకటన చేశారు

ఆ ప్రకటనలో ఇంకా యిలా వున్నది

"చెంగల్పటుజిల్లా పొన్నేరి తిరువళ్ళూరు తాలూకాలలోని పాఠశాలలో తెలుగు బోధించబడుతున్నది ఇక్కడి స్కూళ్లలో నూటికి 75 మంది తెలుగు విద్యార్థులున్నారు పథకాలు జరుగుతున్నవి రిజిస్ట్రేషన్ పత్రాలు మొదలయినవాటినికూడా తెలుగులోనే వ్రాస్తున్నారు ఈ రెండు తాలూకాలలోని పంచాయతీబోర్డు సభ్యులు పురపాలక సంఘసభ్యులు, జిల్లాబోర్డుసభ్యులు తెలుగువారేకనుక యీ రెండు తాలూకాలను ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలి అందుకు వ్యతిరేకంగా ప్రజలలో ప్రచారం చేయవద్దని యీ ప్రాంతంలోని నాయకులకు మనవిచేస్తున్నాము, ఈ రెండు తాలూకాలు తెలుగుప్రాంతాలేనని ఇన్నాళ్లకయినా గుర్తించి నందుకు ఆంధ్రనాయకులకు మా ధన్యవాదాలర్పించుతున్నాము.

ఆపోతే మద్రాసులోని వివిధ జాతుల భాషలవారికి న్యాయంజరగడానికివీలుగా ఆ నగరాన్ని చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా యేర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తు

రేడియో

సోమవారం జనవరి 2 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) వలె 7 30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాస్ (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1 40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 మద్రాసు (బి) వలె 2 15 హైస్కూలు విద్యార్థులకు కార్యక్రమం (ఆంగ్లం) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 తిరువళ్లూరుయతిరాజులు క్లారినెట్ 5 50 కి మీనవలోచని 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణం 6 15 సంగీతశిక్షణ 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 తిరువళ్లూరు యతిరాజులు క్లారినెట్ 7 45 సూక్తులలోని తిత్వము (అబ్బూరి రామకృష్ణరావుగారి ప్రసంగం) 8 పర్వతి వెనివీరయ్యచౌదరి (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ కార్మిక ఆరోగ్యభీమా (ఆంగ్ల ప్రసంగం)

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7 15 తమిళమున వార్తలు 7 30 విజయలక్ష్మి వాసుదేవన్ (గాత్రం) 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1 మహిళామండలి (తమిళం) 1 30 గీతమంజరి (కి) 1 40 హిందీలో వార్తలు 1-50 గీతమాలిక (కి) 2 తమిళమున వా॥ 2 10 మద్రాసు (బి) వలె 2-15 హైస్కూలు విద్యార్థులకు (ఆంగ్లం) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు 4 30 పాశ్చాత్య సంగీతం (కి)

సా॥ 5 30 మూలతీ దామోదర్ (గాత్రం